జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

# సందేశం టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు



తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు


ఎడిటర్ : 90520 45435



PUBLISHED: TG & AP | సంపుటి : 1 | సంచిక: 164 | సోమవారం | 10 నవంబర్– 2025 | పేజీలు : 4 | వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.


## ఆస్తులు, అంతస్తులు, కార్లు ఉన్నా ఆరోగ్యమే కీలకం:
## సీఎం చంద్రబాబు నాయుడు



గుంటూరు, (సందేశం టైమ్స్) : మన దేశంలో కుటుంబ వ్యవస్థ పటిష్టంగా ఉందంటే అందుకు కంచి పీఠం లాంటి ఆధ్యాత్మిక సంస్థలే కారణమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఆదివారం గుంటూరు సమీపంలోని శంకర ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ విభాగాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. శంకర ఆస్పత్రిలో ఈ విభాగాన్ని ప్రారంభించడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. శంకర ఆస్పత్రి 50 ఏళ్ల వేడుకకు సైతం తాను ముఖ్య అతిథిగా హాజరవుతానని చెప్పారు. రోజుకు 750 మందికి ఉచితంగా నేత్ర పరమైన వైద్య సేవలందించడం అరుదైన విషయమని పేర్కొన్నారు.దేశంలోని పలు రాష్ట్రాలతో పాటు విదేశాల్లో సైతం శంకర ఆస్పత్రి సేవలు అందిస్తుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఉచితమనే కాకుండా శంకర ఆసుపత్రిలో సమర్థవంతంగా సేవలందిస్తున్నారని వివరించారు. రెయిన్‌బో కార్యక్రమం ద్వారా చిన్నారుల కంటిచూపుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారంటూ శంకర ఆసుపత్రి అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా ఆయన ప్రశంసించారు. ఆర్థికపరమైన లక్ష్యాలతో కాకుండా ఆధ్యాత్మిక సేవ లక్ష్యంతో ఈ ఆసుపత్రి నిర్వహిస్తున్నారని తెలిపారు. పేదరికం లేని సమాజాన్ని నిర్మించటమే తన లక్ష్యమని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో చిన్న పెద్దా అని తేడా లేకుండా అందరికీ వర్తించేలా 2, 50, 000 మందికి హెల్త్ ఇన్సూరెన్స్‌ను తీసుకురానున్నట్లు వివరించారు. సంజీవని పథకం ద్వారా ఇంటి వద్దకే వైద్య సేవలు అందుబాటులోకి తెస్తున్నామని ప్రకటించారు. ఆస్తులు, అంతస్తులు, కార్లు ఉన్నప్పటికీ ఆరోగ్యమే కీలకమని స్పష్టం చేశారు. అనారోగ్యమే అసలైన పేదరికమని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు.

## ఏపీ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి:
## ఎంపీ శివనాథ్



విజయవాడ, (సందేశం టైమ్స్) : గొల్లపూడి మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలుగుదేశం విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) అన్నారు. ఇవాళ (ఆదివారం) గొల్లపూడి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ను ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, వెంకట వసంత కృష్ణప్రసాద్ సందర్శించారు. పలు అభివృద్ధి పనులకు వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడారు. గొల్లపూడి మార్కెట్ యార్డులో రైతు కొనుగోలు సేవా కేంద్రం ప్రారంభించినట్లు తెలిపారు. గొల్లపూడి మార్కెట్ యార్డులో రూ.1.50 లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామన్నారు. సీఎం చంద్రబాబు గొల్లపూడి యార్డులో వివిధ పనులకు రూ.10 కోట్ల నిధులు మంజూరు చేశారని వెల్లడించారు. మార్కెట్ యార్డుకి శాశ్వత ఆదాయాన్ని తీసుకువచ్చే 90 దుకాణాల నిర్మాణ పనులు 85 శాతం పూర్తి అయ్యాయని ఎంపీ చిన్నివెల్లడించారు.ఎన్డీయే కూటమి ప్రభుత్వం రైతు బంధు ప్రభుత్వం: ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ గొల్లపూడిలో రైతు బజార్ నిర్మాణం చివర దశలో ఉందని ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం రైతుబంధు ప్రభుత్వమని ఉద్ఘాటించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మైలవరం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టామని వివరించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తోందని అన్నారు.

## జగన్ పాలనలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి:
## మంత్రి జనార్ధన్ రెడ్డి



విజయవాడ, (సందేశం టైమ్స్) : మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలనలో ఏపీని ఆర్థికంగా విధ్వంసం చేశారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లు చేసిన పాపాలు ఇప్పటికీ ప్రజలను వెంటాడుతున్నాయని విమర్శించారు. జగన్ పాలనలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని ఆక్షేపించారు. ఏపీ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఇవాళ(ఆదివారం) విజయవాడలో జరిగింది. 14 మంది డైరెక్టర్లతో ఏపీ రోడ్ డెవలప్‌మెంట్ ఎండీ శ్రీనివాసరెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజలు వేల కిలోమీటర్లు రోడ్లపై నడవలేని పరిస్థితిని గత జగన్ ప్రభుత్వం కల్పించిందని విమర్శించారు. సీఎం చంద్రబాబు అధికారంలోకి రాగానే రూ.1061 కోట్లతో ఐదునెలల్లోనే దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మతులు చేశామని స్పష్టం చేశారు. ఏపీ ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా సీఎం చంద్రబాబు రోడ్లను అభివృద్ధి చేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు రోడ్ల అభివృద్ధికి రూ.2800 కోట్లని కూటమి ప్రభుత్వం ఖర్చు చేసిందని తెలిపారు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.మరో రూ.1000 కోట్ల రోడ్ల అభివృద్ధి పనులు టెండర్లు పిలిచే దశలో ఉన్నాయని వివరించారు. ఏపీలో పలు కీలక రోడ్లను పీపీపీ విధానంలో అభివృద్ధి చేయడానికి సీఎం చంద్రబాబు చర్యలు తీసుకొంటున్నారని ఉద్ఘాటించారు.



## కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో
## ఏపీ మంత్రి నారా లోకేశ్ భేటీ

- పాట్నాలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో లోకేశ్ భేటీ
- బీహార్ ఎన్నికల వ్యూహాలపై చర్చించిన నేతలు
- ఎన్డీఏ గెలుపునకు ప్రధాన్ కృషిని కొనియాడిన లోకేశ్
- ఒడిశా, హర్యానా ఎన్నికల్లో ఆయన పాత్ర అమోఘమన్న మంత్రి
- బీహార్‌లో మరోసారి ఎన్డీఏ ప్రభుత్వం ఖాయమని ధీమా

బీహార్, (సందేశం టైమ్స్) : ఎన్డీయే తరఫున బీహార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో పాట్నాలో సమావే శమయ్యారు. బీహార్ ఎన్నికల నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. ఇది కేవలం మర్యాదపూర్వక సమావేశమేనని లోకేశ్ వెల్లడిం చారు. ఈ భేటీకి సంబంధించిన వివరాలను ఆయన స్వయంగా పంచుకున్నారు. బీహార్ బీజేపీ ఎన్నికల ప్రచార బాధ్యతలు చూస్తున్న ధర్మేంద్ర ప్రధాన్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయినట్లు లోకేశ్ తెలిపారు. బీహార్‌లో ఎన్డీఏ కూటమి విజయం కోసం ప్రధాన్ అహరహం శ్రమి స్తున్నారని ఆయన కొనియాడారు. "గతేడాది జరిగిన హర్యానా, ఒడిశా ఎన్నికల్లో బీజేపీ గెలుపులో ప్రధాన్ గారు కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు బీహార్‌లో మరోమారు ఎన్డీఏ సర్కారును గెలిపించేందుకు ఆయన చేస్తున్న నిర్మాణాత్మక కృషిని ఈ సందర్భంగా అభినందించాను" అని లోకేశ్ పేర్కొన్నారు. బీహార్‌లో మరోసారి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని నారా లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు ఎన్డీఏ పాలన వైపే మొగ్గు చూపుతున్నారని, ఎన్నికల ఫలితాలు కూటమికి అనుకూలంగా ఉంటాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

## నులకపేట ఫైరింగ్ రేంజిలో
## తుపాకీ పట్టిన పవన్ కల్యాణ్...



తాడేపల్లి, (సందేశం టైమ్స్) : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తాడేపల్లి సమీపంలోని నులకపేట వద్ద ఉన్న రాష్ట్ర పోలీస్ ఫైరింగ్ రేంజ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడి అధికారులతో మాట్లాడి, ఫైరింగ్ విధానాలు, ఆయుధాల వినియోగం గురించి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తన వ్యక్తిగత గ్లాక్ 0.45 పిస్టల్‌తో ఫైరింగ్ ప్రాక్టీస్ చేశారు. ఈ పర్యటనకు సంబంధించిన వివరాలను పవన్ కళ్యాణ్ స్వయంగా పంచుకున్నారు. తాను జాతీయ రైఫిల్ అసోసియేషన్ సభ్యుడినని గుర్తుచేసుకున్నారు. "ఆంధ్రప్రదేశ్ పోలీస్ ఫైరింగ్ రేంజ్‌ను సందర్శించాను. అక్కడ కొంతసేపు ప్రశాంతంగా నా గ్లాక్ 0.45 పిస్టల్‌తో కొన్ని రౌండ్లు ప్రాక్టీస్ చేశాను. ఆయుధాన్ని

శుభ్రం చేశాను" అని తెలిపారు. ఈ అనుభవం తనకు ఎంతో ప్రశాంతతను ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. "ఈ అనుభవం నాకు ఒకరకమైన ధ్యానంలా అనిపించింది. చెన్నైలో ఉన్నప్పుడు మద్రాస్ రైఫిల్ క్లబ్‌లో సభ్యుడిగా ఉంటూ ప్రాక్టీస్ చేసిన పాత రోజులు గుర్తొచ్చాయి" అని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యా నించారు. ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పవన్ కళ్యాణ్ ఇలా ఫైరింగ్ రేంజ్‌ను సందర్శించడం, వ్యక్తిగతంగా ప్రాక్టీస్ చేయడం ఆసక్తిని రేకెత్తించింది. కాగా, పవన్ కళ్యాణ్ కాల్చిన కొన్ని రౌండ్లు 'బుల్స్ ఐ'కి అత్యంత సమీపంలో తాకడం విశేషం.

# పుట్టినరోజు సందర్భంగా
## సంగారెడ్డి ప్రభుత్వ మాతా శిశు ఆరోగ్య కేంద్రం నందు అన్నదానం...



సందేశం టైమ్స్ సంగారెడ్డి టౌన్ ప్రతినిధి (నవంబర్ 09): సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి నియోజకవర్గంలో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి మాత శిశు ఆరోగ్య కేంద్రం నందు కొండాపూర్ మండలం మరియు అదే గ్రామానికి చెందిన కుమ్మరి శ్రీనివాస్ అనితల గారి కుమారుడు మణి చరణ్ గారి పుట్టినరోజు సందర్భంగా సంగారెడ్డి ప్రభుత్వ మాత శిశు ఆరోగ్య కేంద్రం నందు పేషంట్ వెనకాల వచ్చినటువంటి అటెండర్లకు అన్నదానం చేయడం జరిగింది. పేషెంట్ వెనకాల వచ్చినటువంటి అటెండర్లు వారు సంతోషిస్తూ మణి చరణ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు


# పేరుకే కొనుగోలు కేంద్రాలు.

## ఎక్కడ కనిపించని ఐకెపి సెంటర్.
## తీరని రైతుల కష్టాలు.



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 9నవంబర్ సంగారెడ్డి జిల్లా:: అందోల్ నియోజకవర్గం అందోల్ మండల్ కేంద్రంలోని ఎక్కడ చూసినా కుప్పలు కుప్పలుగా వరి ధాన్యం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతుల గురించి రైతు పండించిన ప్రతి వర్గింజను తీసుకుంటామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ వరి ధాన్యం మాత్రం రోడ్ల పైనే పరిమితమైంది. మండలంలోని జాతీయ రహదారి అనుకొని ఉన్న దాదాపు చాలా గ్రామాలలో చూస్తే పూర్తిగా వరి ధాన్యం జాతీయ రహదారి ఇరువైపులా దారి పొడవున కుక్కర్ కుప్పలుగా ఉండటం. వారి ధాన్యం కొనుగోలు లేక రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఎక్కడ చూసినా వరి కొనుగోలు కేంద్రాలు సిబ్బంది ఐకెపి సొసైటీ సిబ్బంది కానీ ఎక్కడ కనిపించిన దాఖలు లేవు.





పేరుకు మాత్రం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామని చెప్పి వరి కొనుగోలు మాత్రం ఎక్కడా కనిపించడం లేదు. రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ఎంతో కష్టపడి పండించిన పంటకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇబ్బందులపాలు చేస్తుందని రైతుల గోడు వినిపిస్తున్నాయి. ఈ వరి కొలువను ధాన్యం ఎప్పుడు కొనుగోలు చేస్తారు మా అప్పులు ఎప్పుడు తీరుస్తాము అని తీవ్ర ఇబ్బందులకు రైతులు గురవుతున్నారు.

# సీ ఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



సందేశం టైమ్స్: నారాయణాఖేడ్ ఇంచార్జి నవంబర్ 9: అల్లాదుర్గ్ మండలానికి చెందిన సీ ఎం రిలీఫ్ ఫండ్ 5,49,500/ రూపాయాలు 15మంది లబ్ధిదారులకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ఆదేశాల మేరకు అల్లాదుర్గ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోనీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద లబ్దిదారులకు కొప్పుల శేషారెడ్డి అధ్యక్షతన పంపిణీ చేయడం జరిగింది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పుల శేషారెడ్డి మాట్లాడుతూ దామోదర్ రాజనర్సింహ గారి సహకారంతో సీ ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు త్వరగా మంజూరు అవుతున్నాయని గత ప్రభుత్వలు వాళ్ల నాయకులు కార్యకర్తల కు సంబంధించిన వారికి సంబంధించిన వారికె ఇచేవలు కానీ ప్రజా ప్రభుత్వం ప్రజల ప్రభుత్వము పార్టీలకు ఆతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా ఇవ్వడం జరుగుతుంది అని శేషారెడ్డి అన్నారు. కార్యక్రమంలో అల్లాదుర్గ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి బాలకిషన్ మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ మహేష్ కిసాన్ సెల్ అధ్యక్షులు బెతయ్య సోషల్ మీడియా కోఆర్డినేటర్ జైపాల్ మాజి సర్పంచ్ అంజగౌడ్ శేఖర్ పటేల్ చెన్నప్ప సదానందం సాయిబాబా నర్సింలు కొంక శ్రీశైలం శీను సాయిలు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీ లకు 42 శాతం
# రిజర్వేషన్ కోసం ధర్మ దీక్ష




సందేశం టైమ్స్ : నారాయణాఖేడ్ ఇంచార్జి నవంబర్ 9: తేదీ 11 నవంబర్ 2025 నాడు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం జరిగే ధర్మ దీక్ష కార్యక్రమంలో బీసీ సోదరులందరూ సోదరీమణులు పాల్గొనాలని జిల్లా బీసీ %జీూాజ% చైర్మన్ ప్రభు గౌడ్ గవిజ్ఞప్తి చేశారు. ఈ ధర్మదీక్ష ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగుతుందిబీసీ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు మరియు మిగతా సభ్యులందరూ తప్పకుండా పాల్గొని ధర్మదీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈరోజు చేపట్టే కార్యక్రమం బీసీ రిజర్వేషన్లకు నాంది కార్యక్రమంలో భాగంగా పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తొందరగా రిజర్వేషన్లను ప్రకటించి 42 శాతం ఎలక్షన్ కు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ వైస్ చైర్మన్ శ్రీధర్ మహేందర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గోకుల్ కృష్ణ మీడియా ప్రతినిధి మహేష్ కుమార్ కన్వీనర్ పట్లోళ్ల మల్లికార్జున్ కోకన్వీనర్లు చంద్రయ్య స్వామి సుధాకర్ గౌడ్ గౌలిశ్వర్ రవీందర్ కుమ్మరి గోపాల్ మంజుల గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి
# జన్మదిన వేడుకలు




సందేశం టైమ్స్: సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 9: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కౌడిపల్లి మండలం రాజిపేట గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు వెంకటేశం గౌడ్, శ్రీకాంత్, సుంకే సత్యనారాయణ కేక్ కట్ చేసి మిఠాయిలు పరిస్థితి పెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్, సాయి, చెన్నయ్య, భూషణం, నాగరాజు, నాయకులు ఉన్నారు.

## వీరశైవ లింగాయత్ సమాజం
## పాదయాత్రలో పాల్గొన్న మాదిరి పృథ్వీరాజ్ .




సందేశం టైమ్స్ సంగారెడ్డి టౌన్ ప్రతినిధి (నవంబర్09): లోక కళ్యాణార్థం బీరంగూడ వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో బీరంగూడ నుండి గణేష్ గడ్డ దేవాలయం వరకు నిర్వహించిన పాదయాత్రలో భాగంగా, పటాన్‌చెరువులోని బసవేశ్వర విగ్రహం వద్ద పాదయాత్ర చేస్తున్న వీరశైవ లింగాయత్ భక్తులకు మాదిరి పృథ్వీరాజ్ శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “లోక కళ్యాణార్థం మీరు నిర్వహిస్తున్న ఈ పాదయాత్ర విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను” అని అన్నారు. కార్యక్రమంలో సుధాకర్ గురుస్వామి , వీరశైవ లింగాయత్ సమాజం పటాన్‌చెరువు పెద్దలు ఈశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.

## మారుతున్న ప్రపంచ దృశ్యంలో మోదీ

వర్తమాన ప్రపంచంలో మహా శక్తిమంతమైన నాయకులు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్. ఈ ఇరువురి నిర్ణయాలు అంతర్జాతీయ వ్యవహారాలను ప్రభావితం చేస్తాయి. ఈ కోవకు చెందిన మరో ఇద్దరు నాయకులు: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు. ఈ నాయకుల మాటలు, చర్యలు వారి వారి దేశాల సరిహద్దులకు ఆవల ఎల్లెడలా మంచిగానో చెడుగానో పర్యవసిస్తాయి. ఇటువంటి శక్తిమంతమైన నాయకుల సరసన తానూ ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రగాఢంగా ఆకాంక్షిస్తున్నారు. ప్రపంచ గమనాన్ని నిర్దేశిస్తున్న అపూర్వ రాజనీతిజ్ఞుడు నరేంద్ర మోదీ అని ఆయన పార్టీ ఇప్పటికే ఘంటాపథంగా చెప్పుతోంది. అయితే యథార్థం భిన్నంగా ఉన్నది. భారత ఆర్థిక వ్యవస్థ పరిమాణంలో, అమెరికా, చైనా ఆర్థిక వ్యవస్థలతో పోల్చిచే, చిన్నది. తలసరి ఆదాయం విషయంలో రష్యా, ఇజ్రాయెల్‌లతో పోల్చితే భారతీయుల తలసరి ఆదాయం చాలా చాలా తక్కువ. గణాంకాలను చూడండి (తొలి అంకె స్థూల దేశీయోత్పత్తి పరిమాణంబీ రెండో అంకె తలసరి ఆదాయం. అన్ని అంకెలు అమెరికా డాలర్లలో): అమెరికా: 30.51 ట్రిలియన్‌బీ 89,000బీ చైనా: 19.23 ట్రిలియన్, 13,800బీ రష్యా: 2.54 ట్రిలియన్, 17,500బీ ఇజ్రాయెల్: 0.6 ట్రిలియన్, 54,000బీ ఇండియా: 4.19 ట్రిలియన్, 2,900. భారత్ ఆర్థిక వ్యవస్థ కంటే అమెరికా ఆర్థిక వ్యవస్థ 7 రెట్లు, చైనా ఆర్థిక వ్యవస్థ 4.5 రెట్లు పెద్దవి. భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థే కావచ్చు కానీ మన ప్రస్తుత స్థూల దేశీయోత్పత్తి రెట్టింపు కావడానికి పది సంవత్సరాల సమయం పడుతుంది. అప్పటికి అమెరికా, చైనా ఆర్థిక వ్యవస్థల పరిమాణం మరింతగా పెరుగుతుంది.చెప్పవచ్చినదేమిటంటే స్థూల దేశీయోత్పత్తిలో భారత్, అమెరికాల మధ్య అంతరం, అలాగే భారత్ చైనాల మధ్య అంతరం మరింతగా పెరుగుతుందేగానీ తగ్గే అవకాశం ఎంతమాత్రం లేదు. రష్యా, ఇజ్రాయెల్‌ల స్థూల దేశీయోత్పత్తి పరిమాణాలు చిన్నవేకానీ భారత్ తలసరి ఆదాయంతో పోలిస్తే రష్యా తలసరి ఆదాయం 6 రెట్లు, ఇజ్రాయెల్ తలసరి ఆదాయం 18 రెట్లు అధికంగా ఉన్నది. ఈ గణాంకాలు అన్నీ భారత్ ప్రస్తుత పాలకులకు మినహా ప్రపంచ నాయకులు అందరికీ తెలుసు సుమా! ప్రపంచ దేశాలు భారత్‌ను గౌరవిస్తున్నాయి, సందేహం లేదు. మనకు లభిస్తున్న గౌరవాదరాలకు కారణాలు ఏమిటి? మన ప్రజాస్వామ్యం, సముజ్వల చరిత్ర, పురాతన సంస్కృతి, ప్రపంచ శాంతి పరిరక్షణలో నిర్వహిస్తున్న పాత్ర, భారతీయ మార్కెట్ పరిమాణం, శక్తి సామర్థ్యాలు, అన్నిటికీ మించి అత్యధిక జనాభా ఉన్న సమాజం. అంతేగానీ ఒక అగ్రరాజ్యమనే భావనతో భారత్‌కు ఈ గౌరవాదరాలు లభించడం లేదు. ఇదొక నిష్ఠుర సత్యం. ఏ దేశమైనా ఇతర దేశాలతో సంబంధాల విషయంలో వాణిజ్యానికి అధిక ప్రాధాన్యమిస్తుంది. ప్రాంతీయంగా సుస్థిర శాంతిని కోరుకుంటుంది. 'మీరు మాకు మిత్ర దేశమైతే, పాకిస్థాన్ పట్ల తప్పకుండా విరోధ భావం చూపాలి' అన్న వైఖరితో భారత్ వ్యవహరిస్తున్నప్పటికీ తమ తమ వాణిజ్య ప్రయోజనాలకు అనుగుణంగా మాత్రమే అన్ని దేశాలు భారత్, పాకిస్థాన్‌లతో సంబంధాలు నెరపుతాయి. ఇది మనం విస్మరించకూడని వాస్తవం. వర్తమాన ప్రపంచంలో పెనుమార్పులు అనూహ్య వేగంతో సంభవిస్తున్నాయి. 2023లో జీ%-%20 కూటమి దేశాల శిఖరాగ్ర సదస్సును భారత్ నిర్వహించింది. ఈ శిఖరాగ్ర సదస్సు ఒక వార్షిక కార్యక్రమం. ప్రతి సభ్య దేశమూ వరుసగా ఈ శిఖరాగ్రాన్ని నిర్వహిస్తుంది. మరుసటి సంవత్సరం ఈ సదస్సుకు ఏ సభ్య దేశం ఆతిథేయిగా ఉండాలో ముందటి సంవత్సరం శిఖరాగ్ర సమావేశంలోనే నిర్ణయిస్తారు. 2024లో జీ%-%20 శిఖరాగ్ర సదస్సును బ్రెజిల్ నిర్వహించింది. నవంబర్ 2025లో దక్షిణాఫ్రికాలో జీ%-%20 శిఖరాగ్ర సదస్సు జరగనున్నది. 2026 జీ%-%20 కూటమి దేశాల శిఖరాగ్ర సదస్సు అమెరికాలో జరగనున్నది. ఇంతకూ జీ%-%20 శిఖరాగ్ర సదస్సును నిర్వహించడమనేది పెద్ద విషయం కాదు. అయితే మన దేశం మాదిరిగా ఏ సభ్య దేశమూ ఆ సదస్సు నిర్వహణ గురించి ఘనంగా ప్రచారం చేసుకోలేదు.జీ%-20 కంటే జీ%-%8, జీ%-%7 కూటములు చాలా ముఖ్యమైనవి. ఇప్పుడు కొత్తగా జీ%-%2 ప్రభవించింది. జిన్‌పింగ్‌తో సమావేశానికి ముందు, తరువాత కూడా చైనా అధినేతకు తనతో సమస్థాయి హోదా సమకూరుస్తూ సమాదరంతో మాట్లాడారు. ట్రంప్ మాటలు డాంబికంగా ఉన్నాయి. జిన్‌పింగ్ మనసులో ఏమున్నదో ఎవరికీ తెలియదు. అంతుచిక్కని స్పందనలు ఆయనవి. బహుళధ్రువ ప్రపంచం గురించి భారత్ ఏమి చెప్పినప్పటికీ ప్రపంచంలో రెండే రెండు అగ్రరాజ్యాలు ఉన్నాయి. రష్యా వాటికి కొంచెం వెనుకగా ఉన్నది. నిన్నటిదాకా 'అమెరికా భద్రతకు పొంచి ఉన్న ముప్పు' ఒక్కసారిగా అంతర్ధానమయిపోయింది. అమెరికా, చైనాల మధ్య కొత్త 'స్నేహపూరిత' సంబంధాలతో క్వాడ్ ప్రాధాన్యం కోల్పోనున్నది. వాస్తవాలను మరింత నిశితంగా చూద్దాం: అరుదైన భూ ఖనిజాలు, సోయాబీన్ ఎగుమతులు, దిగుమతుల విషయంలో అమెరికా, చైనాల మధ్య ఒక మినీ వాణిజ్య ఒప్పందం కుదిరింది. టిక్%-%టాక్ వివాదాన్ని కూడా ఆ రెండు దేశాలు పరిష్కరించుకునే అవకాశమున్నదిబీ అమెరికా%-%భారత్ వాణిజ్య ఒప్పదం ఇంకా సంప్రతింపుల దశలోనే ఉన్నది. నెలల తరబడి జరుగుతున్న చర్చలు ఇప్పటికీ ఒక కొలిక్కి రాలేదుబీ అమెరికా, చైనాల మధ్య సుంకాల సమరం జరిగింది

# ప్రతి సీసాకూ లెక్క



నవంబరు 9 (సందేశం టైమ్స్) : మద్యం విక్రయాల్లో మరింత పారదర్శకత పెంచేందుకు, నకిలీలను గుర్తించడంతోపాటు అమ్మకాలను పూర్తిస్థాయిలో డిజిటల్ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. దీనిలో భాగంగా మద్యం ట్రాకింగ్‌ను మరింత విస్తరించనుంది. ప్రస్తుతం ఎక్సైజ్‌లో డిస్టిలరీ నుంచి మద్యం డిపో వరకు ట్రాకింగ్ విధానం ఉంది. ఇకపై ఆ ట్రాకింగ్‌ను వినియోగదారుడి వరకు తీసుకెళ్లే ప్రయత్నం మొదలుపెట్టింది. తద్వారా నకిలీ మద్యం సహా అక్రమ విక్రయాలకు ప్రభుత్వం చెక్ పెట్టనుంది. మద్యం విక్రయాలు, షాపులు, బార్లలో నిల్వ సహా.. వినియోగదారులు కొనుగోలు చేసే సీసాల వరకు ప్రభుత్వం పక్కాగా వ్యవహరించనుంది. ప్రతి దశలోనూ ట్రాకింగ్ విధానాన్ని అమలు చేయాలని సంకల్పించింది. ప్రస్తుత విధానంలో మద్యం షాపులు, బార్లు ప్రభుత్వం నుంచి ఎంత మేరకు కొనుగోలు చేస్తున్నాయన్న వివరాలను మాత్రమే తెలుసుకుంటున్నారు. ఆ తర్వాత వినియోగదారులకు ఎంత విక్రయించారు?. షాపులు, బార్లలో ఎంత స్టాకు మిగిలింది?. అనే వివరాలు ప్రభుత్వానికి తెలియడం లేదు. దీని వల్ల నకిలీ మద్యం సహా అక్రమ విక్రయాలను గుర్తించడం సవాల్‌గా మారింది. ఈ నేపథ్యంలో ఇక నుంచి కొత్త విధానం తీసుకురానున్నారు. దీనిద్వారా వినియోగదారులకు ఎంత మద్యం అమ్మారు?. షాపులు మూసేసే సమయానికి ఎంత సరుకు నిల్వ ఉంది?. అనే వివరాలను కూడా రియల్‌టైమ్‌లో తెలుసుకునేలా 'ట్రాక్ అండ్ ట్రేస్' విధానాన్ని ప్రవేశ పెట్టనున్నారు. దీనిపై ఎక్సైజ్ శాఖ ఇటీవల ఓ సమావేశం నిర్వహించింది. ఇప్పటివరకు 'వశిష్ట' అనే సంస్థ ఎక్సైజ్‌కు ఆన్‌లైన్ సేవలు అందించింది. ఆ సంస్థ కాలపరిమితి ముగియడంతో 'ట్రాక్ అండ్ ట్రాస్'ను పూర్తిగా అప్‌డేట్ చేసి, సేవలు అందించేందుకు సంస్థలను ఆహ్వానించింది.దీనిలో భాగంగా ఇకపై వినియోగదారుడి వరకు అమ్మకాలను ట్రాకింగ్ చేసే విధానం ప్రవేశ పెట్టాలని నిర్ణయించారు. అయితే, వినియోగదారుల సమాచారం తప్పనిసరిగా తీసుకోవాలా?. లేదా?. అనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. మద్యం కొనుగోలుదారులు వారి వివరాలను ఇచ్చే అవకాశం తక్కువ. కాబట్టి వ్యక్తిగత వివరాల సేకరణ ఆప్షనల్‌గా ఉండే అవకాశం కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో కనీసం ఫోన్ నంబరు అయినా తీసుకోవాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. అలాగే ఇటీవల తీసుకొచ్చిన ఎక్సైజ్ 'సురక్ష యాప్'లో సీసాలను స్కాన్ చేసేవారి వివరాలు వచ్చేలా యాప్‌ను రూపొందించారు. స్కాన్ చేసి నకిలీ మద్యం అని ఎవరైనా అని ప్రచారం చేస్తే.. అది నిజమా? కాదా? అనేది ఎక్సైజ్‌కు తెలిసిపోతుంది. నిజంగానే సీసాలు స్కాన్ కాలేదా? అనే వివరాలు కూడా అధికారులకు తెలియనున్నాయి.

# ఆర్టీసీ సేవలు ఇకపై గూగుల్ మ్యాప్స్‌లో..




అమరావతినవంబరు 9 (సందేశం టైమ్స్) : గూగుల్ మ్యాప్ సరికొత్త ఫీచర్స్‌ను జోడించనుంది. ఏఐ ఫీచర్ సహాయంతో గూగుల్ మ్యాప్‌ను అప్‌డేట్ చేసిన విషయం తెలిసిందే. గూగుల్ మ్యాప్స్‌లో ఇటీవల చేర్చిన సరికొత్త ఫీచర్‌లలో ఆధారిత నావిగేషన్, ఛార్జింగ్ స్టేషన్ల సమాచారం, మెరుగైన ట్రాఫిక్ అలెర్ట్‌లు, స్థానిక నిపుణుల సిఫార్సులు వీక్షణ వంటివి ఉన్నాయి. ఈ ఫీచర్‌లు యూజర్ అనుభవాన్ని మెరుగుపరచడం వినియోగదారులకు మరింత సులభంగా ప్రయాణించడానికి సహాయపడతాయి.అయితే.. గూగుల్ మ్యాప్స్‌తో త్వరలో ఏపీఎస్‌ఆర్టీసీ అనుసంధానం కానుంది. ఈ మేరకు మ్యాప్స్‌లో ఓ ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లేందుకు సెర్చ్ చేస్తే.. ఆ రూట్‌లో తిరిగే ఆర్టీసీ రిజర్వేషన్ ఉన్న బస్సుల టికెట్ బుక్ చేసుకునే అవకాశం కల్పించనుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే.. ఏపీఎస్‌ఆర్టీసీ పలు వివరాలను గూగుల్‌కు అందజేసినట్లు సమాచారం. ప్రస్తుతం ఆర్టీసీలో బస్టాండ్లలోని కౌంటర్లు, ఏజెంట్లు, సంస్థ వెబ్‌సైట్, యాప్‌లో టికెట్ రిజర్వేషన్ సదుపాయం ఉంది. కాగా,ఇప్పుడు గూగుల్ మ్యాప్స్ ద్వారా కూడా బుకింగ్‌కు అవకాశం కల్పించనున్నారు.గూగుల్ మ్యాప్స్‌లో గాజువాక నుంచి భీమవరం అని సెర్చ్ చేస్తే.. వీటి మధ్య దూరం ఎంత, బైక్, కారు, బస్, రైళ్లలో ప్రయాణించడానికి ఎంత సమయం పడుతుందనే వివరాలు కనిపిస్తాయి. అందులో బస్ సింబల్ ఉన్నచోట క్లిక్ చేస్తే గాజువాక నుంచి భీమవరంకి ఎన్ని ఆర్టీసీ బస్సులున్నాయి, అవి ఏ సమయాల్లో బయలుదేరతాయి..? ఎన్ని గంటల్లో చేరుకుంటాయనే వివరాలు వస్తాయి.అక్కడ క్లిక్ చేస్తే ఆర్టీసీ వెబ్‌సైట్‌లోకి తీసుకెళ్తుంది. అందులో టికెట్ బుక్ చేసుకొని, ఆన్‌లైన్ ద్వారా చెల్లిస్తే సరిపోతుంది. అయితే.. ఆర్టీసీ అధికారులు, గూగుల్ ప్రతినిధులతో చర్చించి ప్రయోగాత్మకంగా విజయవాడ - హైదరాబాద్ మార్గంలో దీనిని అమలు చేశారు. ఇదంతా మూడు నెలల కిందట పూర్తయింది. కొద్ది రోజుల పాటు దీనిని పరిశీలించగా విజయవంతంగా బుకింగ్స్ జరిగాయి. దీంతో ఆర్టీసీ రిజర్వేషన్ సదుపాయమున్న ఏసీ, సూపర్ లగ్జరీ, డీలక్స్ సర్వీసులు ఏయే రూట్లలో తిరుగుతాయో వాటి వివరాలను గూగుల్‌కు అందజేశారు. అయితే.. వారంలో అన్ని రూట్లలో గూగుల్ మ్యాప్స్ ద్వారా బస్ టికెట్ల బుకింగ్‌కు అవకాశం కల్పించనున్నట్లు అధికారులు వెల్లడించారు.

# కిసాన్ డ్రోన్.. సాగు ఖర్చు డౌన్



అమరావతి-నవంబరు 9(సందేశం టైమ్స్) : డ్రోన్ సాంకేతికత వ్యవసాయ రంగంలో కొత్త శకానికి నాంది పలికింది. రైతులకు ఖర్చులు తగ్గించి, ఉత్పాదకతను పెంచడంలో ఓ మేరకు సహాయకారిగా మారింది. గత ప్రభుత్వం ఈ అత్యాధునిక సాంకేతికతను రైతులకు అందివ్వడంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శించింది. కేంద్ర ప్రభుత్వం తొలి దశలో 870 కిసాన్ డ్రోన్లను రాష్ట్రానికి కేటాయించగా... వాటిని పంపిణీ చేయకుండా గత ప్రభుత్వం కాలయాపన చేసింది. టెక్నాలజీకి ప్రాధాన్యమిచ్చే సీఎం చంద్రబాబు రైతు బృందాలకు డ్రోన్లు ఇవ్వాలని నిర్ణయించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చరల్ మెకనైజేషన్ (ఎసఎంఏఎం) పథకాన్ని సద్వినియోగం చేసుకుంది. రూ.10 లక్షల విలువ చేసే కిసాన్ డ్రోన్‌కు కేవలం 20% చెల్లిస్తే 80% సబ్సిడీతో రైతు బృందాలకు అందిస్తోంది. 2024-25లో 875 డ్రోన్లు పంపిణీ చేసింది. గరిష్ఠంగా పల్నాడు జిల్లాకు 61, కనిష్ఠంగా అల్లూరి, విశాఖ జిల్లాలకు ఒక్కొక్కటి ఇచ్చారు. 2025-26లో 1,000 డ్రోన్లు ఇవ్వడానికి ప్రణాళికలు సిద్ధమౌతున్నాయి. ఇందుకోసం ఈ ఏడాది బడ్జెట్‌లో సబ్సిడీ కింద రూ.80 కోట్లు కేటాయించారు. ఐదుగురు సభ్యులు ఉన్న రైతు బృందానికి డ్రోన్ కేటాయిస్తారు. దాని నిర్వహణకు శిక్షణ పొందిన పైలట్‌నూ సమకూరుస్తారు. దీని వలన రైతుకు లాభంతో పాటు యువతకు జీవనోపాధి లభిస్తుంది. రైతు బృందం కేవలం తమ పొలాలకే కాకుండా తోటి రైతులకు డ్రోన్ సేవలు అందించవచ్చు. దీనిద్వారా ఒకటి, రెండు నెలల్లోనే డ్రోన్ కొనడానికి పెట్టిన 20 శాతం పెట్టుబడిని తిరిగి పొందుతున్నారు. గత ఖరీఫ్‌లో లక్ష ఎకరాల్లో వివిధ పంటలపై పురుగు మందుల పిచికారికి వీటిని ఉపయోగించారు. ప్రస్తుత రబీలో 5 లక్షల ఎకరాలకు ఈ సేవలు విస్తృతం చేయాలని వ్యవసాయ శాఖ రైతు బృందాలకు నిర్దేశించింది. ఈక్రమంలో మరిన్ని డ్రోన్లు కోసం రైతుల నుంచి అభ్యర్థనలు వెల్లువెత్తుతున్నాయి.

# మహిళలకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్



అమరావతి, నవంబరు 9 (సందేశం టైమ్స్) : ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో ఇళ్ల వద్దకే వచ్చి ఉచితంగా నిర్వహించే క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్‌లను మహిళలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జి.వీరపాండియన్ పిలుపునిచ్చారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా క్యాన్సర్ పరీక్షకు ఆహ్వానం పేరుతో రూపొందించిన కార్డులను కలెక్టర్ లక్ష్మీశతో కలిసి విజయవాడలో ఆయన ఆవిష్కరించడంతో పాటు క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి 18ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరికీ అసంక్రమిత వ్యాధులైన రక్తపోటు, మధుమేహం పరీక్షల్ని ఉచితంగా చేస్తారన్నారు. 30 ఏళ్లు దాటిన మహిళల ఇళ్లకు ఏఎన్ఎం, సీహెచ్‌వోలు వెళ్లి..స్క్రీనింగ్ చేసుకోవాలని ఆహ్వానిస్తూ ఇన్విటేషన్ కార్డును అందజేస్తారని పేర్కొన్నారు. ఆ ప్రాంతంలోనే స్క్రీనింగ్ పరీక్షలకు ఎప్పుడు రావాలో కార్డుపై రాసి ఇస్తారన్నారు. మహిళలకు రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలపై అవగాహన కల్పించి, సమీప వైద్యాధికారికి సమాచారం అందిస్తారని తెలిపారు.

# మచిలీపట్నం- కొల్లం మధ్య ప్రత్యేక వీక్లీ రైలు



కడప: నవంబరు 9 (సందేశం టైమ్స్) : మచిలీపట్నం - కొల్లం మధ్య కడప మీదుగా ప్రత్యేక వీక్లీ రైలు (నెంబర్ 07103/07104) నడపనున్నట్లు కడప రైల్వే సీనియర్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ ఎ.జనార్దన్ తెలిపారు. మచిలీపట్నంలో (డిసెంబరు 5, 12, 19 తేదీలు 2026 జనవరి 9, 16 తేదీలలో) ఉదయం 11గంటలకు రైలు బయలు దేరుతుందన్నారు. అదేరోజు రాత్రి ప్రొద్దుటూరుకు 11:03 గంటలకు, ఎర్రగుంట్లకు 11:28, కడపకు అర్ధరాత్రి 00:03, రాజంపేటకు 00:58, కోడూరుకు 02:03, రేణిగుంటకు 3:25 గంటలకు చేరుకుని..%కాట్పాడి జాలార్పేట మీదుగా అదేరోజు రాత్రి 10గంటలకు కొల్లం చేరుకుంటుం దన్నారు. తిరుగు ప్రయాణంలో కొల్లం నుంచి ఆదివారం (డిసెంబరు 7, 14, 21 తేదీలు, 2026 జనవరి 11, 18 తేదీలలో) మధ్యాహ్నం 2:30గంటలకు బయలుదేరుతుందన్నారు. రేణిగుంటకు అదేరోజు రాత్రి 9:50కి కోడూరుకు 10:36, రాజంపేటకు 11:08, కడపకు 11:53,%ఎర్రగుంట్లకు అర్ధరాత్రి 12:28, ప్రొద్దుటూరుకు 12:53గంటలకు చేరుకుంటుందని చెప్పారు. నంద్యాల, విజయవాడ మీదుగా మచిలీపట్నానికి మధ్యాహ్నం 12:30 గంటలకు చేరుకుంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్, కేరళమధ్య ప్రయాణికుల సౌకర్యార్థంగా ప్రత్యేక రైలును వేసినట్లు తెలిపారు. ప్రయాణికులు ఈ అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# డివైడర్‌ను ఢీ కొట్టి పల్టీ కొట్టిన ఇన్నోవా.. పూర్తిగా దగ్ధం



నల్గొండ, నవంబరు 9 (సందేశం టైమ్స్) : తెలంగాణలోని నల్గొండ జిల్లాలో శనివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చిట్యాల మండలం గుండ్రాంపల్లి వద్ద హైదరాబాద్–విజయవాడ 65వ జాతీయ రహదారిపై ఇన్నోవా కారు యూటర్న్ వద్ద డివైడర్ ను ఢీ కొట్టి పల్టీ కొట్టింది. ఆ క్షణమే ఇంజన్ మంటలు చెలరేగడంతో కారు పూర్తిగా దగ్ధం అయింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, వెంటనే మంటలను ఆర్పివేశారు. అయితే ఈ ప్రమాదంలో ఎనిమిది మంది ప్రయాణికులు కారులో నుంచి సురక్షితంగా బయటపడ్డారు. రోడ్డుకు కారు అడ్డంగా పడిపోవడంతో హైవేపై ట్రాఫిక్ జామ్ అయింది.

# స్థానిక సమస్యలు మరిచి విమర్శలా?



ఐనవోలు, నవంబరు 9(సందేశం టైమ్స్) : ఎమ్మెల్యే గారు.. స్థానిక సమస్యలు మరిచి విపక్ష పార్టీల నేతలపై విమర్శలేమిటని ఐనవోలు మండలం కొండపర్తి గ్రామస్తులు వాట్సాప్ వేదికగా మండిపడ్డారు. వివరాల్లోకి వెళ్తే జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా మాజీ మంత్రి కేటీఆర్, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ప్రసంగాలపై వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు విమర్శలు చేశారు. దీనికి సంబం ధించిన వీడియోను ఎమ్మెల్యే అఫీసు సిబ్బంది గురువారం వాట్సాప్ గ్రూప్‌ల్లో వైరల్ చేశారు. దీనిపై స్పందించిన కొండపర్తి గ్రామస్తులు ఓ వాట్సాప్ గ్రూపు వేదికగా ఎమ్మెల్యే నాగరాజు వీడియోను ట్యాగ్ చేస్తూ 'ఎమ్మెల్యే గారు.. ముందు రాష్ట్ర సమస్యలు కాదు.. మా గ్రామ సమస్యలను పరిష్కరిస్తే చాలు' అని సూచించారు.కొండపర్తి గ్రామానికి నాలుగు దిక్కులా నూతనంగా బీటీ రోడ్లు వేసేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 అక్టోబర్‌లో సుమారు రూ. 13 కోట్లు మంజూరు చేసి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించింది. అనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొండపర్తి నుంచి ఐనవోలు రోడ్డు మినహా మి గిలిన మూడు రోడ్లను పట్టించుకోలేదు. దీంతో రెండేళ్లుగా గ్రామస్తులు గుంతలమయమైన రోడ్లతో నరకయాతన పడుతున్నారు. గ్రామానికి ఏ నాయకుడు, అధికారి వచ్చినా రోడ్లను బాగు చేయండి అంటూ తమ గోడును వెలిబుచ్చుతున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే నాగరాజును పలు మార్లు కోరడంతో పాటు ఓ సందర్భంలో నిలదీశారు.

# పాడి రైతు పరిస్థితి దయనీయం



సూర్యాపేట, నవంబరు 9(సందేశం టైమ్స్): జిల్లాలో పాల ఉత్పత్తి చేసే పాడి రైతుల పరిస్థితి దీనంగా మారుతోంది. ప్రతి నిత్యం నార్మూల్ డెయిరీకి పాలు పోసే రైతులకు గతంలో ప్రతి పదిహేను రోజులకోసారి బిల్లులను వారి బ్యాంకు ఖాతాల్లో వేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పాడి రైతుల దుస్థితి చెప్పనలవి కాకుండా ఉంది. నాలుగు నెలలుగా బిల్లులు ఇవ్వకపోవడంతో బాకీ దాదాపు రూ.ఆరు కోట్ల వరకు పెండెంగ్‌లో ఉంది. దీంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇటీవల సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మదర్ డెయిరీ ఎదుట పాడి రైతులు బిల్లుల కోసం నిరసన చేపట్టారు.రెండేండ్లుగా పాల ధర పెంచని కాంగ్రెస్ కనీసం పాడి రైతులకు పాల బిల్లులైనా సక్రంగా చెల్లించడం లేదు. పదిహేను రోజులకోసారి బిల్లులు చెల్లించే ఆనవాయితీని తుంగలో తొక్కారు. నాలుగు నెలలుగా జిల్లాలోని రైతులకు దాదాపు రూ.6 కోట్ల బాకీ ఉన్నట్లు తెలుస్తోంది. బిల్లుల జాప్యంతో కొందరు పాల ఉత్పత్తిదారులు బయట ప్రైవేట్‌లో అమ్ములు చేయాల్సిన దుస్థితి నెలకొంటోంది. పల్లీ చెక్క, తవుడు, మక్కపిండి తదితరాల ధరలు పెరగడం.. పశువులకు ఏదైనా వ్యాధి సోకినా చికిత్స, మందులకు డబ్బులు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు రుణాలతో గేదెలను కొనుగోలు చేసిన రైతులు ఈఎంఐలు చెల్లించలేకపోతున్నారు. కిస్తీలు కట్టాలని ఒత్తిడి పెరుగుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాల ఉత్పత్తిని బట్టి ఒక్కో రైతుకు నెలలకు సగటున రూ.15 వేల నుంచి రూ.40 వేల వరకు పాల బిల్లులు చెల్లించాల్సి ఉంది.మరోపక్క అన్నింటి ధరలు గణనీయంగా పెరిగిపోవడం, బిల్లులు పెండింగ్‌లో పెట్టడంతో పాడి రైతులకు పశు పోషణ భారంగా మారుతోంది. 8 నుంచి 10 లీటర్ల పాలు ఇచ్చే ఆవు లేదా గేదెకు రోజుకు 5 కిలోల దాణా పెట్టాల్సి ఉంటుందని, జెర్సీ ఆవు, ఇతర ఆవులకు ఖర్చు అధికంగా ఉంటుందని అంటున్నారు. ఇంత చేస్తే కనీసం నెలనెలా పాల బిల్లులను నకాలంలో ఇవ్వకపోవడంతో ఇబ్బందులు మరింత పెరుగుతున్నాయని పాడి రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మదర్ డెయిరీ ఎదుట పాడి రైతులు బిల్లుల కోసం నిరసన కార్యక్రమం చేపట్టారంటే పరిస్థితి ఏస్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నార్మూల్ మదర్ డెయిరీ నుంచి పాల బిల్లులు ఇప్పించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# రూ.60,799 కోట్లతో కొత్త రోడ్లు.. సర్కార్ గ్రీన్ సిగ్నల్



హైదరాబాద్, నవంబరు 9 (సందేశం టైమ్స్) : రాష్ట్ర వ్యాప్తంగా రహదారుల నిర్మాణానికి సర్కార్ శ్రీకారం చుట్టింది. దాదాపు రూ. 60,799 కోట్లతో రోడ్లను నిర్మించాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు నిధుల మంజూరు సర్కార్ ఆమోద ముద్ర వేసింది. రహదారుల నిర్మాణానికి నిధుల మంజూరు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.%తెలంగాణ చరిత్రలో ఎన్నడూ లేని రికార్డుగా అభివర్ణించారు. మౌలిక సదుపాయాల అభివృద్ధితో తెలంగాణ బహుళజాతి సంస్థల కేంద్రంగా మారబోతోందని తెలిపారు. హైదరాబాద్ విజయవాడ హైవే విస్తరణకు రూ. 10,400 కోట్లు కేటాయించడం జరిగిందని... దీనిని ఎనిమిది లైన్లుగా మార్పు చేయనున్నట్లు తెలిపారు. అలాగే ఆర్‌ఆర్‌ఆర్ నిర్మాణానికి రూ. 36,000 కోట్లు మంజూరు అయ్యిందని.. ఇది రాష్ట్రానికి గేమ్‌చేంజర్ ప్రాజెక్ట్ అని వెల్లడించారు.రహదారులు లేని గ్రామాల్లో కొత్త రోడ్లు, సింగిల్ రోడ్ల స్థానంలో డబుల్ రోడ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. హెచ్ఏఎమ్ ప్రాజెక్ట్ కోసం రూ. 11,399 కోట్లు కేటాయించడం జరిగిందని.. ఇందు కోసం త్వరలోనే టెండర్లను పిలువనున్నట్లు చెప్పారు. మన్ననూరు శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ 52 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణానికి రూ. 8,000 కోట్లు కేటాయించడం జరిగిందని... అలాగే ఫ్యూచర్ సిటీ అమరావతి బందరు పోర్ట్ గ్రీన్ ఫీల్డ్ హైవేకు రూ. 20,000 కోట్లు కేటాయించినట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రయాణికుల ఆందోళన..





హైదరాబాద్: నవంబరు 9 (సందేశం టైమ్స్) :శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి 11 గంటలకు శంషాబాద్ నుంచి వియత్నం వెళ్లాల్సిన విమానం ఇప్పటికీ వెళ్లకపోవడంతో రాత్రి నుంచి ప్రయాణికుల నిరసన తెలుపుతున్నారు. విమాన సమయాలపై ఎయిర్‌పోర్ట్ అధికారులు సరైన సమాధానం ఇవ్వకపోవడంతో ప్రయాణికులు వాగ్వాదానికి దిగారు.విమానం ఎప్పుడు టేకాఫ్ అయితుందో కూడా సిబ్బంది చేప్పకపోవడంతో.. ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేదని ఎయిర్‌లైన్ సిబ్బందిపై మండిపడుతున్నారు. మరోవైపు వీకెండ్ కావడంతో.. విమానాశ్రయం ప్రయాణికులతో కిటకిటలాడుతోంది. ఈ నేపథ్యంలో విమానంలో 200 మంది ప్రయాణికులు రాత్రంతా పడిగాపులు కాశారు.అయితే.. దేశవ్యాప్తంగా తరుచూ ఇలాంటి సమస్యలు తలెత్తుతున్న ప్రభుత్వాలు చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. కూడా దేశ రాజధాని న్యూ ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ (ఏటీసీ) వ్యవస్థలో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో విమాన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీని ప్రభావంతో దాదాపు 800 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. ముందుగా షెడ్యూల్ చేసిన పలు విమాన సర్వీసులను రద్దు చేశారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ ఎయిర్ పోర్ట్‌లో వందలాది మంది ప్రయాణికులు చిక్కుకుపోయారు.

# ఆ మెడికోలకు ఊరట!



హైదరాబాద్, నవంబరు 9 (సందేశం టైమ్స్) : పీజీ వైద్యవిద్య ప్రవేశాల్లో స్థానికత అంశాన్ని తేల్చేందుకు శాపంగా మారిన 148, 149 జీవోల నుంచి 'ఆ ఎంబీబీఎస్' విద్యార్థులకు ఊరట దక్కనుంది. వాస్తవానికి ఈ జీవోల ప్రకారం రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్ పూర్తిచేసిన వారినే స్థానికులుగా పరిగణిస్తారు. ఈ జీవోల ప్రకారం. అల్ ఇండియా కోటా కింద ఇతర రాష్ట్రాల్లో ఎంబీబీఎస్ పూర్తిచేసిన విద్యార్థులంతా నాన్‌లోకల్ అవుతారు. ఆ మేరకు నీట్‌లో చక్కని ర్యాంకు సాధించి రాష్ట్రం ఆవల ఎయిమ్స్ తదితర ప్రతిష్ఠాత్మక వైద్య సంస్థల్లో ఎంబీబీఎస్ పూర్తిచేసిన రాష్ట్ర విద్యార్థులంతా ఈ వివాదాస్పద జీవోల ప్రకారం స్థానికేతరులైపోయారు. ఇలాంటి విద్యార్థులకు త్వరలో ప్రారంభం కానున్న పీజీ వైద్య విద్య ప్రవేశాల్లో అన్యాయం జరగనుందన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. నీట్ పీజీలో ఆల్ ఇండియా స్థాయిలో సీటు లభించని, బయట రాష్ట్రాల్లో ఎంబీబీఎస్ పూర్తిచేసిన వారంతా ఈ జీవోల కారణంగా ఆందోళన చెందుతున్నారు. విచిత్రం ఏమిటంటే.. ఆల్ ఇండియా కోటాలో భాగంగా తెలంగాణ ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్ పూర్తిచేసిన వారంతా ఈ జీవోల ప్రకారం స్థానికులైపోయారు. ఇలాంటి వారంతా పీజీ వైద్య విద్యా ప్రవేశాల్లో స్థానిక కోటా కింద దరఖాస్తు చేసుకోవచ్చు. నిరుటి నుంచి పీజీ వైద్య ప్రవేశాల్లో ఈ పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటులో కలపి మొత్తం 3,179 పీజీ సీట్లున్నాయి. ఇందులో 1370 సీట్లు ప్రభుత్వ కాలేజీల్లో ఉన్నాయి. ప్రభుత్వ కళాశాలల్లో ఉన్న పీజీ సీట్లలో 50 శాతం ఆల్ ఇండియా కోటాకు వెళ్తాయి. అంటే రాష్ట్ర విద్యార్థులకు మిగిలేది 685 సీట్లే. వీటిలోనే రాష్ట్ర విద్యార్థులతో పాటు ఆల్ ఇండియా కోటా కింద ఇక్కడ చదివిన రాష్ట్రేతర విద్యార్థులు కూడా పోటీపడుతుంటారు. కాగా ఆల్ ఇండియా కోటా కింద రాష్ట్రానికి చెంది ఇతర రాష్ట్రాల్లో వైద్యవిద్యను పూర్తి చేసిన విద్యార్థులు తమకు జరుగుతున్న అన్యాయంపై ఇటీవల వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకొచ్చారు. పీజీ ప్రవేశాల్లో తమను స్థానికులుగా పరిగణించి, అడ్మిషన్స్‌లో అవకాశమివ్వాలని విజ్ఞప్తి చేశారు. దీనికి సర్కారు సానుకూలంగా స్పందించింది. కసరత్తు చేసి, సానుకూల నిర్ణయం తీసుకోవాలని శాఖ ఉన్నతా?ధికారులను మంత్రి దామోదర ఆదేశించారు. పీజీ వైద్యవిద్య ప్రవేశాల్లో ఇటువంటి విద్యార్థులనూ స్థానికులుగా పరిగణించనున్నారు.

# కూరగాయలు కుతకుత.. ఏవికొన్నా కిలో రూ.50పైనే



## వర్షాలతో దెబ్బతిన్న పంటలు
## గ్రామాల నుంచి తగ్గిన సరఫరా
## ఇతర జిల్లాల నుంచి దిగుమతి

నవంబరు 9 (సందేశం టైమ్స్) :కూరగాయలు కుతకుత ఉడుకుతున్నయ్. వాటి ధరలు రెక్కలొచ్చాయ్.. ఏవి కొందామన్నా కిలో రూ.50 నుంచి రూ.100 కు చేరి సామాన్యుల్లో గుబులు రేపుతున్నయ్. రూ.500 పెట్టినా కనీసం చేతి సంచి కూడా నిండని పరిస్థితి నెలకొంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటలు దెబ్బతిని గ్రామాల నుంచి కాయగూరలు రావడం లేదని, అందుకే ధరలు పెరిగాయని వ్యాపారవర్గాలు చెబుతున్నాయి.కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. మొంథా తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేని భారీ వర్షాలు కురిశాయి. ఇవి కూరగాయల చేన్లపై తీవ్ర ప్రభావాన్ని చూ పడంతో పలు చోట్ల పంటలు దెబ్బతిన్నాయి. గ్రామాల నుంచి సరఫరా తగ్గిపోవడంతో ఇతర జిల్లాల నుంచి దిగుమతి చేసుకోవడంతో ధరలు పెరిగాయి. ఉమ్మడి జిల్లాలో గతంలో కంటే కూరగాయల సాగు బాగా తగ్గింది. కోతుల బెడద, పెట్టుబడి తదితర కారణాలతో వాటిని పండించడం లేదు. చేసినా అరకొర సాగుతో కొద్దిపాటిగా వస్తున్నాయి. ఉన్నట్టుండి కూరగాయల ధరలు కిలోకు ఏకంగా రూ. 100కు చేరడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. హోల్‌సేల్‌గా కిలో రూ.80 చొప్పున ఉంటే రిటైల్ మార్కెట్లో రూ. 100కు పైగా పలుకుతున్నది.

కూరగాయల ధరలిలా..

బీరకాయ, దొండకాయ, బుడంకాయలు, వంకాయ కిలోకు రూ.80, బెండకాయ, కాకర, చిక్కుడు కాయ రూ.100, మంచి చికుడు కిలో రూ.120లకు చేరింది.

(Sandesham Times) TG TEL/25/A0348“Title: Sandesham Times“Address: 3-82, Ananthagiri, Singavaram, Suryapet, Telangana – 508 206“Email:sandeshamtimes@gmail.com | Website: https://sandeshamtimes.com. Publisher & Printer: Amrutha Venkat Media Publication Private Limited,“3-82, Singaram, Ananthagiri Mandal, Suryapet District, Telangana – 508206“ Phone: 9052045435.“Printed at: Sunday Printing Press,“3-4297, Saraswathi Complex, SVN Colony, Guntur, Andhra Pradesh – 522 006